RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | ఆదివారం 26 జనవరి 2025

సంపుటి: 2 | సంచిక: 257 | పేజీలు: 4 | వెల: రూ.5/-




## అదనపు న్యాయమూర్తులుగా
# నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

## నేటి నుంచే ఆ నాలుగు
# పథకాలకు శ్రీకారం



- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా

..మిగతా 2లో



# లక్ష్యం దిశగా దేశం పయనం

## ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
## విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
## జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్య్రం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని

..మిగతా 2లో



## భారత గణతంత్ర దినోత్సవ వేళ
# పద్మపురస్కారాలు

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

### పద్మ అవార్డులు వచ్చింది వీరికే..

జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా, నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు, హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్, భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త, పి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం, బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు, హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు, జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త, విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి

..మిగతా 2లో

## చరిత్ర పుటల్లోకి
# పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ

*తెలంగాణ రాష్ట్ర పురపాలిక శాఖ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ చరిత్ర సృష్టిస్తుంది. వంద కోట్ల రూపాయలకు చేరువగా ఒక్క నెలలోనే 79 కోట్ల రూపాయల నిధులను కేటాయించి ఒక చరిత్ర సృష్రిస్తే.. ఒకే ఒక్క నెలలో 10 రోజుల వ్యవధి కూడా పూర్తి కాకుండానే రెండు దఫాల సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించి మరో చరిత్ర సృష్టరించింది. అది కూడా పదివి కాలం ఒక్క రోజులో ముగుస్తుందన్న గ్యాప్ లోనే.. ఈ ఘన చరిత్ర పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిల్ కే సాధ్యం. ఇది రాష్ట్ర పురపాలిక చట్టంలోనే ప్రభంజనం.*




పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కార్యాలయం

## ఒకే నెలలో రెండు సాధారణ కౌన్సిల్ సమావేశాలు

- 10 రోజుల్లోనే రెండు సార్లు కౌన్సిల్ మీటింగ్
- 29 కోట్ల నిధుల కేటాయింపు ఒకసారి.. 50 కోట్ల నిధులు మరోసారి..!
- పదవి కాలం ముగింపు ఆఖరి రోజున భారీగా నిధుల కేటాయిపు
- చివరి సాధారణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ తీర్మానం
- చకచకా 35 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కూడా..!
- అభివృద్ధిలో తగ్గేదేలే.. అంటున్న పెద్ద అంబర్ పేట్ పురపాలిక
- ఐదేండ్లలోనే లేని భారీ నిధుల జాతర ఇప్పుడెందుకో..?
- ఒక్క జనవరి నెలలోనే మొత్తం 79 కోట్ల నిధుల మంజూరుపై అనుమానాలు ?

2




## నిఘా నీడలో
# దేశ రాజధాని

### కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు
### 15000 మంది పోలీసుల మోహరింపు..
### 70 కంపెనీల పారామిలటరీ బలగాలు

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో భారత్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇందు కోసం ఆయన ఇప్పటికే భారత్ విచ్చేశారు. ఆయనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. భారత్ ప్రతిపాదన కారణంగానే సుబియాంటో పాకిస్థాన్ పర్యటనను రద్దు చేసుకున్నారు. అయితే తొలిసారిగా ఇండోనేషియా ఆర్మీకి చెందిన బృందం కూడా ఈ వేడుకలో కవాతు చేయనుంది.భారత పర్యటనలో భాగంగా సుబియాంటో ఇండియాతో ఇంధన భద్రత, ఆరోగ్య భద్రత, రక్షణ రంగంతో సహా పలు అంశాలపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మరోవైపు ఆదివారం(జనవరి 26) జరగబోయే 76వ గణతంత్ర దినోత్సవాన్ని

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌కు విజ్ఞప్తిల వెల్లువ

### కస్బా శంకర్రావు స్థానిక వార్త

**పటాన్ చెరువు (ప్రభాత సూర్యుడు):** పటాన్ చెరువు శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో అపరి కృతంగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని శాంతినగర్ శ్రీనగర్ కాలనీ వాసుల మొర పెట్టుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. శాంతినగర్ శ్రీనగర్ కాలనీల ప్రధాన 40 ఫీట్ల రోడ్డు కు అటు, ఇటు వైపుగా ఉన్న ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కు కాలనీవాసులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా, పట్టించుకున్న దాఖలాలు లేవని కాలనీవాసులు విస్తు పోతున్నారు. కొంతమంది శాంతినగర్, శ్రీనగర్ కాలనీవాసులు ప్రభాత సూర్యుడు ప్రతినిధితో మాట్లాడుతూ గత కార్పొరేట్ ఎన్నికలలో అత్యధికంగా శాంతినగర్ శ్రీనగర్ కాలనీ వాసుల ఓట్లతో గెలిచిన బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పట్టణ సమస్యలు చాలావరకు తీర్చినప్పటికీ, అపరి కృతంగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం చేయకపోవడం బాధాకరమని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీపై ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారిద్దరి మధ్య సౌఖ్యత దెబ్బతిన్నదని భావించాల్సి వస్తుందని అన్నారు. సాకి చెరువు సుందరీకరణ కోసం 9 కోట్ల రూపాయలు మాజీ మంత్రి హరీష్ రావు విడుదల చేసినట్లు అప్పట్లో ప్రెస్ మీట్ లు పెట్టి మరీ చెప్పి, సాకి చెరువును అనాథగా వదిలిపెట్టినట్లు విస్తు పోయారు. ఆ 9 కోట్లు ఎటుపోయాయో అని కాలనీవాసులు ప్రశ్నిస్తుండడం చర్చనీయాంశమైంది. ఇప్పటికైనా ఈ విషయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వెంటనే స్పందిచాలని అన్నారు. అపరి కృతంగా ఉన్న ఇంటర్నల్ సీసీ రోడ్లు ఏర్పాట్లు చేసేటట్టు చొరవ తీసుకోవాలని తమ పేర్లు చెప్పటానికి ఇష్టపడని కాలనీవాసులు అన్నారు. సాయంత్రం వేళలో సాకి చెరువు కట్ట నుంచి బంగారుగడ్డ వెళ్లే దారిలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన యువకులు గంజాయి లాంటి మాదకద్రవ్యాలతో కాలనీవాసుల యువకులను ప్రభావితం చేస్తున్నారని అట్టి వారిపై నిఘా పెట్టి రాత్రి వేళలో పోలీసుల పెట్రోలింగులు జరిపించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ విషయంలో కూడా స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వెంటనే స్పందించి స్థానిక పోలీసు అధికారులతో మాట్లాడి, కాలనీలలో పోలీసు పెట్రోలింగులు జరిపించాలని అన్నారు. %జూ=% నిధులతో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూలు, స్మశాన వాటిక, పిల్లలు ఆడుకునే పిల్లల పార్కు, 70 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వాకింగ్ పార్కు ఏర్పాటు అయ్యేటట్లు చూడాలని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కు కాలనీ వాసులు విన్నవించుకుంటున్నారు. అలాగే ఒక క్రమబద్ధీకరణగా ఇంటి నెంబర్లను ఏర్పాటు చేసి, ప్రతి రోడ్డు కు సిమెంటు దిమ్మలను ఏర్పాటు చేసి వాటిపై ఇంటి నెంబర్లతో సహా ఈజీగా అర్థమయ్యేటట్లు బాణం గుర్తులతో కాలనీల వీధి రూట్ లను తెలిపే సిమెంటు దిమ్మెలను నిర్మించాలని అన్నారు. కాలనీలలో ఉన్న ఇటువంటి మౌలిక సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో సమన్వయం చేసుకుని, సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కృషి చేయాలని కాలనీవాసులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## ప్రభాత సూర్యుడు చీఫ్ ఎడిటర్ కస్బాకు పటాన్ చెరువు మైత్రి ఘన సత్కారం

### 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీ సెమీఫైనల్స్ విజేతలకు కస్బా శంకర్ రావు చేతుల మీదుగా మెమెంటోల అందజేత




మైత్రి క్రికెట్ ట్రోఫీ సెమీఫైనల్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు శ్రీ వాస్తవ్‌కు మ్యాన్ అఫ్ ది మ్యాచ్‌ను ట్రోఫీని అందజేస్తున్న ప్రభాత సూర్యుడు దినపత్రిక, సాలిడ్ టీవీల అధినేత కస్బా శంకర్ రావు

**పటాన్ చెరు - ప్రభాత సూర్యుడు:** పటాన్ చెరులోని మైత్రి క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న అంతఃరాష్ట్ర క్రికెట్ టోర్నీల్లో భాగంగా శనివారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను శ్రీ వాస్తవ్ కు ప్రభాత సూర్యుడు దినపత్రిక, సాలిడ్ టీవీల అధినేత కస్బా శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా కస్బా శంకర్ రావు మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా పటాన్ చెరు మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని నిర్వహిస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. పటాన్ చెరు మైత్రి క్రికెట్ క్లబ్ మైదానానికి, క్లబ్ సభ్యులతో తనకు విడదీయరాని సంబంధం ఉన్నదని అన్నారు. క్లబ్ సభ్యులందరూ తన చిరకాల మిత్రులని అన్నారు. క్రికెట్ క్రీడను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం మైత్రి క్రికెట్ ట్రోఫీని నిర్వర్తిస్తుండడంతో పటాన్ చెరువు మైత్రి క్రికెట్ క్లబ్ కు ఎనలేని పేరు రావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రాజకీయ పార్టీలు ఏవైనాప్పటికీ మైత్రి క్రికెట్ ట్రోఫీ నిర్వర్తించడంలో స్థానికంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ తమ సహాయ సహకారాన్ని అందించడం గొప్ప విషయమని అన్నారు. పటాన్ చెరువు మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్ గిరి, ఉపాధ్యక్షు లు కే రాజు, సద బోయిన అశోక్, గోనెమ్మ బస్తి నివాసి, కాసాల యాదయ్య (గడ్డం యాదయ్య), సీనియర్ క్లబ్ సభ్యులు నంద కిషోర్, వి శ్రీనివాస్, శ్రీరాములు, విజయ్ కుమార్, ప్రతాప్ లాల్, ముఖ్యులు మైత్రి క్రికెట్ క్లబ్ ముఖ్య సలహాదారు, భజన్ సామ్రాట్ అవార్డు గ్రహీత, తెలుగు కామెంటేటర్ వెంకటరమణ (పంతులు) తదితరులు మాట్లాడుతూ.. తమ మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులందరం కలిసి ప్రతి సంవత్సరము ప్రతిష్టాత్మకంగా మైత్రి క్రికెట్ ట్రోఫీని నిర్వహిస్తామని అన్నారు. క్లబ్ స్థాపించి 40 సంవత్సరాల కాలంలో 35 సంవత్సరాల నుంచి మైత్రి ట్రోఫీని నిర్వహిస్తున్నామని అన్నారు. అంత రాష్ట్ర ల నుంచి క్రికెట్ క్రీడాకారులు మైత్రి ట్రోఫీలో పాల్గొని ఎంతో పేరు సంపాదిస్తున్నప్పటికీ, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నుంచి గాని, ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ల నుంచి తమకు ఎటువంటి ప్రోత్సాహం లేకపోవడం చింతిస్తున్నామని అన్నారు. క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు ప్రతిరోజు పెద్దఎత్తున హాజరై క్రికెట్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సహిస్తుండడం తమకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా శనివారం క్రికెట్ సెమీ ఫైనల్ మ్యాచ్లో మ్యాన్ అఫ్ ద మ్యాచ్ గ నిలిచిన సి ఎస్ శ్రీ వాస్తవకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాత సూర్యుడు దినపత్రిక, సాలిడ్ టీవీల అధినేత కస్బా శంకర్ రావు చేతుల మీదుగా మెమొంటును అందజేశారు. ఈ సెమీఫైనల్ మ్యాచ్ కు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ హాజరై క్రీడాకారులను అభినందించారు.

## లక్ష్యం దిశగా దేశం పయనం

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరిం చింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ఈరాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

### పెరుగుతున్న కేసుల సంఖ్య



**ముంబై, (ప్రభాత సూర్యుడు):** మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సిండ్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సిండ్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సిండ్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.

## ప్రభాత సూర్యుడు దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

### పత్రికలు సమాజాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలి

### కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**చిలుకూరు-ప్రభాత సూర్యుడు:** పత్రికలు సమాజాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభాత సూర్యుడు తెలుగు దినపత్రిక సంబంధించిన క్యాలెండర్ ని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు,న్యాయ వ్యవస్థ ఎలా రక్షణ కల్పిస్తు న్యాయాన్ని చేస్తాయో అలాగే పత్రికలు కూడా ఫోర్త్ ఎస్టేట్ ల హనిరుపేదలకు న్యాయం జరిగేలా తమదైన శైలిలో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాత సూర్యుడు పత్రిక రిపోర్టర్ మాతంగి వెంకటేశ్వర్లు, చిలుకూరు మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్ రెడ్డి, మూసి శ్రీను, మాతంగి సైదులు (రిపోర్టర్), చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీహాఅధ్యక్ష కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింగ్రాతి హనుమంతరావు, కాంపాటి గురవయ్య (రిపోర్టర్), సిద్దెల శ్రీనివాసరావు, నూకపంగు సైదులు, గోవిందా చారి (రిపోర్టర్), బ్రహ్మం (రిపోర్టర్), వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర పుటల్లోకి పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ

**అబ్దుల్లాపూర్‌మెట్ - ప్రభాత సూర్యుడు:** గడిచిన 5 సంవత్సరాలల్లో కంటే., పదవి కాలం చివర్లో మున్సిపాలిటీ అభివృద్ధి పై అధిక ఆసక్తి పెరిగింది కాబోలు..మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ భారీ మొత్తంలో నిధులు కేటాయించి కౌన్సిల్ తీర్మానాలు చేస్తున్నారు. నెలకొకసారి ఏర్పాటు చేసుకునే సాధారణ కౌన్సిల్ సమావేశం నెలలో రెండు సార్లు నిర్వహించుకుంటున్నారు. రికార్డు స్థాయిలో నిధులు కేటాయించుకొని అభివృద్ధి వాటాలు పంచుకుంటున్నారు. శనివారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిధిగా హజరయ్యారు. పలు ఎజండా అంశాలను ప్రస్తావించి, మున్సిపాలిటీ అభివృద్ధికని 50 కోట్ల నిధులు మంజూరుకు తీర్మానం చేసారు. అంతకు ముందే మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో స్థానిక ఎమ్మెల్య మల్రెడ్డి రంగారెడ్డి 35.11 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు చేశారు.




శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగా రెడ్డి

**సర్వత్రా విమర్శలు..**

పదవీకాలం ముగుస్తున్న ఒక్క రోజు గ్యాప్ లోనే ఇంత పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు వెనుక ఉన్న ఆంతర్యమేమిటోనని స్థానికంగా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో నిధుల మంజూరు పై పలు అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నిధుల మంజూరు మున్సిపాలిటీ అభివృద్ధికేనా ? అనే సందేహాలు మొదలయ్యాయి. ఏది ఏమైనా మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులు మున్సిపాలిటీ అధికారులు ఏ స్థాయిలో వినియోగిస్తారో భవిష్యత్ రోజుల్లో వేచి చూడాలి.

## భారత గణతంత్ర దినోత్సవ వేళ పద్మపురస్కారాలు

మొదటి పేజీ తరువాయి...

వైద్యుడు వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు, నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు, రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు, సురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్, పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడు, లిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్ర్య సమరయోధురాలు, గోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు, సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్, మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య, బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు, వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడు, భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలు బొమ్మలాట, పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్, గుజరాత్, చేనేత, విజయలక్ష్మి దేశ్‌మానే, కర్ణాటక, వైద్యం, చైత్రం దేవ్‌చంద్ పవార్, మహారాష్ట్ర, పర్యావరణ పరిరక్షణ

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. 2023 నవంబర్ 15 నుంచి 30 మధ్య 15 రోజుల పాటు ట్యాప్ అయినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఆయన పీఏ నిన్న విచారణకు హాజరయ్యారు. 2023 డిసెంబర్ అధికార మార్పిడి తర్వాత ఫోన్ ట్యాపింగ్ వెలుగులోకి వచ్చింది. బీజేపీ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి 2023 గవర్నర్‌గా నియమితులయ్యారు.

## నిఘా నీడలో దేశ రాజధాని

మొదటి పేజీ తరువాయి...

పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. వేడుకలను సజావుగా నిర్వహించేలా ఎర్రకోట చుట్టూ వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలు, నగర ప్రజల అవసరార్థం అంతటా 35 హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. నగరం చుట్టూ దాదాపు 15వేల మంది పోలీసులు మోహరించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటో భారత పర్యటనపై గతంలోనే ఉత్కంఠ నెలకొంది. ప్రోబోవో సుబియాంటో భారత్‌లో పర్యటించిన తర్వాత పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారు. ఈ కారణంగా, భారతదేశం ముఖ్య అతిథి పేరును ప్రకటించడంలో ఆలస్యం చేసింది. ప్రోబోవో సుబియాంటో తన భారత పర్యటన తర్వాత నేరుగా పాకిస్థాన్‌కు వెళ్లాలని అనుకున్నారు. అందుకు భారత్ దౌత్య నీతి ప్రదర్శించడంతో సుబియాంటో పాకిస్థాన్ పర్యటన రద్దు చేసుకున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# 12 మందికి పోలీస్ విశిష్ట సేవా మెడల్స్

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందులో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది. ఈ పతకాలలో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) మెడల్స్ దక్కాయి. అలాగే తెలంగాణ నుంచి పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఇక ఏపీ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కడాలి అర్జున రావు, వార్డర్ ఉంద్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతాలకు ఎంపికయ్యారు.

## ముంబై దాడి ప్రధాన సూత్రధారుడి
# అప్పగింతకు అమెరికా గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** 2008 నవంబర్ 26న జరిగిన ముంబైపై దాడి యావత్ భారతదేశాన్ని దిగ్ర్భాంతికి గురి చేసింది. దాడి భయంతో ఎక్కడికక్కడ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. 166 మందిని బలిగొన్న భయానక దృశ్యాన్ని నేటికీ ఆ దాడిలో బాధిత కుటుంబాలు మరిచిపోలేకపోతున్నాయి. నాటి ఈ ఘటనలో దోషిగా తేలిన పాకిస్థాన్ సంతతికి చెందిన ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది. ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక నిందితుడిని భారతదేశానికి అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. తనను భారత్‌కు అప్పగించకుండా అడ్డుకోవాలంటూ నిందితుడు తహవుర్ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో రాణా దోషిగా తేలిన నేపథ్యంలో నేరస్థుల అప్పగింత నుంచి మినహాయింపు పొందలేడని స్పష్టం చేసింది. తహవుర్ రాణాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. అయితే, రాణా కోర్టును ఆశ్రయించడంతో అప్పగింత వ్యవహారం వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే పలు కోర్టుల్లో వేసిన పిటిషన్లు కొట్టివేయడంతో చివరి ప్రయత్నంగా రాణా అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తాజాగా సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో రాణాను భారత్‌కు అప్పగించడం ఖాయమని అమెరికా న్యాయ నిపుణులు చెబుతున్నారు. 26/11 ముంబై దాడితో సంబంధమున్న తహవుర్ రానాను త్వరలో భారత్‌కు తీసుకురావచ్చని తెలుస్తోంది. భారత్ అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం, అతనిని భారతదేశానికి పంపడానికి 2024 ఆగస్టులో అనుమతి లభించింది. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ పలుమార్లు రానా అమెరికా కోర్టులను ఆశ్రయించాడు. చివరికి జనవరి 1న భారత్‌కు అప్పగిస్తూ అమెరికా సుప్రీంకోర్టు గట్టిగా ఆమోదించింది. ప్రస్తుతం లాస్ ఏంజెల్స్ జైలులో ఉన్నాడు. పాకిస్థాన్ సంతతికి చెందిన తహవుర్ రానా ఐఎస్ఐ, లష్కరే తోయిబాలో సభ్యుడు. ముంబై దాడి ఘటనలో రానా కీలక పాత్ర పోషించాడని నిఘా వర్గాలు తేల్చాయి. లష్కరే తోయిబాలో చేరడానికి ముందు, తహవ్వూర్ పాకిస్తానీ సైన్యానికి వైద్యుడిగా కొనసాగాడు. అనేక యుద్ధాలలో పాకిస్తాన్ సైన్యానికి చెందిన సైనికులకు చికిత్స చేశాడు. జనవరి 12, 1960లో జన్మించిన తహవుర్, పాకిస్తాన్‌లోని హస్నబ్దల్ జిల్లాలోని క్యాడెట్ కళాశాల నుండి వైద్య విద్యను అభ్యసించాడు. పాకిస్తాన్ ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత, అతను కెనడా పౌరసత్వం తీసుకుని అక్కడికి వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ వ్యాపారం ప్రారంభించాడు. 2011లో డెన్మార్క్ వార్తాపత్రిక కార్యాలయంపై దాడిలో లష్కరే తోయిబాకు మద్దతిచ్చినందుకు తహవుర్‌కు అమెరికన్ కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో 2013 జనవరి 17న, అక్కడి కోర్టు అతనికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే ఇప్పటి వరకు 26/11 ముంబై దాడుల ఆరోపణలపై తహవుర్‌ను దోషిగా నిర్ధారించలేదు. తహవుర్, హెడ్లీ మొదట క్యాడెట్ కాలేజీ, హసన్ అబ్దుల్ మిలిటరీ కాలేజీలో కలుసుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్ అయ్యారు. డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ కాలేజీలో ఉన్నప్పుడు అసలు పేరు దావూద్ గిలానీ. రానా పాకిస్తాన్ మెడికల్ కాలేజీలో కెప్టెన్ జనరల్ డ్యూటీలో చేరాడు. అతను గట్టి పాకిస్తానీ. భారత వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తి. రానా 1997లో పాకిస్థాన్ నుంచి కెనడాకు వెళ్లి అక్కడ 2011లో కెనడా పౌరసత్వం తీసుకున్నాడు. రానా ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ పేరుతో ఒక కంపెనీని స్థాపించాడు. చికాగో, టొరంటో, న్యూయార్క్‌లలో దాని కార్యాలయాలను కూడా స్థాపించాడు. రానా ఒట్టావాలో తన తండ్రి, సోదరుడుతో కలిసి ఇంటిని కూడా నిర్మించుకున్నాడు. తహవుర్ తమ్ముడు అబ్బాస్ రానా కెనడాలోని "ది హిల్ టైమ్స్" వార్తాపత్రికలో పనిచేశాడు. పాకిస్తాన్ ఆర్మీలో మేజర్‌గా ఉన్న మేజర్ ఇక్బాల్‌తో టచ్‌లో ఉంటూ కెనడా, అమెరికా, భారతదేశం గురించి అంతర్గత సమాచారాన్ని రానా పంచుకునేవాడు. ముంబై దాడులకు రానా ప్రధాన కుట్రదారుగా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. 26/11 దాడిని హెడ్లీ నుండి పూర్తి చేయడంలో, అది మేజర్ ఇక్బాల్‌ను చేరేలా చేయడంలో తహవుర్ రానా ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆ తర్వాతే దాడికి సంబంధించిన బ్లూప్రింట్ సిద్ధమైంది. హెడ్లీని ముంబైకి పంపించి, ఎక్కడ దాడి నిర్వహించాలనే బాధ్యతను రానాకు అప్పగించినట్లు సమాచారం. అంతే కాదు, హెడ్లీని ఎవరూ అనుమానించకుండా ఉండేందుకు, రానా ముంబైలో తన ట్రావెల్ ఏజెన్సీ బ్రాంచ్‌ను ప్రారంభించాడు. 2013లో రానా తన స్నేహితుడు హెడ్లీతో కలిసి ముంబయి దాడికి పాల్పడ్డాడని, డెన్మార్క్‌లో దాడికి ప్లాన్ చేసినందుకు దోషిగా తేలింది.





# ప్రభాత సూర్యుడు క్యాలెండర్ ఆవిష్కరణ

### పత్రికలు సమాజాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలి

### కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** పత్రికలు సమాజాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభాత సూర్యుడు తెలుగు దినపత్రిక సంబంధించిన క్యాలెండర్ ని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు,న్యాయ వ్యవస్థ ఎలా రక్షణ కల్పిస్తు న్యాయాన్ని చేస్తాయో అలాగే పత్రికలు కూడా ఫోర్త్ ఎస్టేట్ ల నిరుపేదలకు న్యాయం జరిగేలా తమదైన శైలిలో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాత సూర్యుడు పత్రిక రిపోర్టర్ మాతంగి వెంకటేశ్వర్లు, చిలుకూరు మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్ రెడ్డి, మూసి శ్రీను, మాతంగి సైదులు (రిపోర్టర్), చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు, కాంపాటి గురవయ్య (రిపోర్టర్), సిద్దెల శ్రీనివాసరావు, నూకపంగు సైదులు, గోవిందా చారి (రిపోర్టర్), బ్రహ్మం (రిపోర్టర్), వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు

### స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

### ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్, (ప్రభాత సూర్యుడు):** స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. భూతిక దాడులు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నన్నపనేని నరేందర్ అన్నారు. కొండా సురేఖకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు. వరంగల్‌లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పట్టణంలో కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.

# విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్

### వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు

### జగన్‌తోనే మాట్లాడకే నిర్ణయం తీసుకున్నా : విజయసాయిరెడ్డి

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు విజయసాయిరెడ్డి తన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లుగానే శనివారం నాడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా, తన రాజీనామాను ఉపరాష్ట్రపతి వెంటనే ఆమోదించారని విజయసాయిరెడ్డి తెలిపారు. అనంతరం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. లండన్ పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. వెన్నుపోటు వ్యాపారాలు, వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. రాజకీయాల నుంచి కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా మీద ఎలాంటి ఒత్తిడి లేదు. ఏదైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కొనే తత్వం నాది. కేసులకో, ఎవరికో భయపడే వ్యక్తిని కాదు. భయమనేది నా బ్లడ్ లోనే లేదు. పదవికి న్యాయం చేయడం లేదని భావించి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. ఎవరికైనా దమ్ముంటే నేను డబ్బులు తీసుకుని రాజీనామా చేసినట్లు నిరూపించండి' అని విజయసాయిరెడ్డి సవాల్ విసిరారు. మా వియ్యకుండు నా క్లాస్ మేట్. తరువాత నేను ఛార్టెడ్ అకౌంటెంట్ అయ్యాను. ఆయన వ్యాపారంలోకి వెళ్లారు. నా కూతుర్ని ఆయన కొడుకుకు సంబంధం చేసుకున్నప్పుడే మరోసారి కలిశాను. వాళ్లకు ఏ వ్యాపారాలు ఉన్నాయో నాకు పూర్తిగా తెలియదు. నేను నిరంతరం నా పనులు, రాజకీయాలపై మాత్రమే ఫోకస్ చేశా. కేవీ రావుతో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్ విషయంలో నాకు ఏ సంబంధం లేదు. కానీ నన్ను ఏ2గా చేర్చారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు పంపింది నేనే అనేది నిజం కాదు. రాజకీయాల నుంచి తప్పుకుంటే నేను బలహీనుడ్ని అవుతాను. నాకు ఏ ప్రయోజనం ఉంటుందో మీరే చెప్పండి (మీడియాకు విజయసాయిరెడ్డి ప్రశ్న). ఓ పార్టీలో జనరల్ సెక్రటరీగా, అటు రాజ్యసభ సభ్యుడిగా న్యాయం చేయలేకపోతున్నాను. ఆ స్థానంలో మెరుగైన వ్యక్తి రావాలని భావించి వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశా. ప్రస్తుతానికి రాజ్యసభ సభ్యత్వానికే రాజీనామా చేశా. వైసీపీ సభ్యుడిగా త్వరలో రాజీనామా చేస్తాను. నా రాజీనామా కూటమికే ప్రయోజనం చేకూరుస్తుంది. ఏ పదవులు ఆశించిగానీ, ప్రయోజనం కోసమో, కేసుల మాఫీ కోసమో రాజీనామా అనేది నిజం కాదు. ఓ మహిళ గురించి తనతో సంబంధం ఉందని దుష్ప్రచారం చేస్తే న్యాయపోరాటం చేశా. తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు. బీజేపీలో ఎంపీ కావడం, గవర్నర్ పదవి ఆశించడం లాంటి ఉద్దేశంతో రాజీనామా చేయలేదు. విదేశాల్లో పర్యటించా, ఎన్నో విషయాలు నేర్చుకున్నా. విజయసాయిరెడ్డి విశాఖపట్నం దోచేశాడని ప్రచారం జరిగింది. మంచి పౌండ్, ప్రాస ఉందని బాగా ప్రచారం చేశారు. కూతురు, అల్లుడు వాళ్లకు బాగానే ఆస్తులున్నాయి. వారి వ్యాపారాలతో నాకు లింక్ పెడితే చేసేదేం లేదు. నాలాంటి వాళ్లు 1000 మంది పార్టీని వీడినా జగన్ కు ఎలాంటి నష్టం లేదని' విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.



## కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు
# బిగ్ షాక్

### కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా

### బండి సంజయ్ సమక్షంలో బీజేపీలోకి..

**కరీంనగర్, (ప్రభాత సూర్యుడు):** కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కి బిగ్‌షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా చేశారు. శనివారం బీజేపీలో చేరనున్నారు మేయర్ సునీల్‌రావు. మేయర్‌తోపాటు మరో 10మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. బండి సంజయ్ సమక్షంలో వీళ్లంతా బీజేపీ గూటికి చేరబోతున్నారు. బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు. అవినీతిని భరించలేకే పార్టీ వీడుతున్నట్టు చెప్పారు. రివర్ ఫ్రంట్, స్మార్ట్ సిటీ.. ఇతర పనుల్లో అవినీతి జరిగిందని..ఆ అవినీతి నేత పేరును త్వరలోనే వెల్లడిస్తానన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా తన చేతిలో ఉందంటోన్న సునీల్‌రావు.. అవసరం వచ్చినప్పుడు గుట్టు విప్పుతానని టీవీ9తో చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. బీఆర్ఎస్‌కు 24 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో పది మంది పార్టీ వీడారు. దీంతో బీఆర్ఎస్ బలం 14కు పడిపోనుంది. బీజేపీకి ఇప్పటివరకు 16 మంది కార్పొరేటర్లు ఉండగా బీఆర్ఎస్ నుంచి 10 మంది చేరుతుండటంతో కమలం పార్టీ బలం 26కు చేరుతుంది. కాంగ్రెస్‌కు 12 మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 8 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈనెల 26తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. ఈ సమయంలో మేయర్, కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్‌కు తనకు గ్యాప్ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వలసలు మొదలవడం కరీంనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కమలం పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు
# ఐటీ దాడులు సహజమే

### 18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు

### దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి

### కార్యాలయాల్లో

### రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్



**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

# చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు: రోజా

### హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ

**అమరావతి, (ప్రభాత సూర్యుడు):** దావోస్ పర్యటన చేసిన చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా దండగే అయ్యాయంటూ వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ఎద్దేవా చేశారు. పొరుగు రాష్ట్రాలు లక్షల కోట్ల పెట్టుబడులతో తిరిగి వస్తే...చంద్రబాబు ఉత్తచేతులతో ఇంటిముఖం పట్టారని ఘాటుగా విమర్శించారు. పెట్టుబడిదారులు ఆసక్తిచూపకపోవడానికి లోకేశ్ పదేపదే చెబుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. ఏపీలో హింసాత్మక, కక్షపూరిత చర్యల కారణంగానే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రోజా విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై మాజీమంత్రి రోజా చురకలంటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులపై అక్రమ కేసులుపెట్టి వేధిస్తుంటే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారన్నారు. రాష్ట్రంలో నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువయ్యాయని....నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని రోజా విమర్శించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరికి మాత్రం ఆసక్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే పెట్టుబడులు రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని...రోడ్లపైనే నరుక్కుంటున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. కోట్లు ఖర్చుపెట్టి విమానాల్లో దావోస్ వెళ్లిన చంద్రబాబు,లోకేశ్ ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోయారని రోజామండిపడ్డారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి దావోస్ వెళ్లి ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చారన్నారు. ప్రత్యేక విమానాలు, ఫైవ్‌స్టార్ హోటళ్లకు కోట్లు ఖర్చు చేశారన్నారు. గతంలో జగన్ దావోస్ వెళ్లినప్పుడు లక్షా 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని....విశాఖలో గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13.5 కోట్లు పెట్టుబడులు పెట్టించారని రోజా గుర్తు చేశారు.ఇప్పుడు ప్రధాని మోడీ ప్రారంభిస్తున్న ప్రాజెక్ట్‌లన్నీ గతంలో జగన్ తీసుకొచ్చినవేనని ఆమె గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ ఉండగా....చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌ను దావోస్ తీసుకెళ్లాడని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌ను దావోస్ ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. దావోస్‌లో ఒక్కటంటే ఒక్క ఒప్పందం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఏడు నెలల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో లక్షా 32వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని...ఏపీకి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కట్టుకథలు ఏపీ ప్రజలు విన్నారు గానీ..ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. వైఎస్ జగన్ పాలన చూసి అదానీ,అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని...చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని రోజా విమర్శించారు. పెట్టుబడులు తీసుకురాకుండా ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బృందం ఏపీలో అడుగుపెట్టిందని రోజా ప్రశ్నించారు. దావోస్‌లో భారీ పెట్టుబడులు తెచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఊదరగొడితే యువత ఆశగా ఎదురుచూసిందని రోజా అన్నారు. తెలంగాణ రూ.1.32 లక్షల కోట్లు, మహారాష్ట్ర 15.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయని రోజా తెలిపారు. దేశంలో అందరికన్నా సీనియర్ రాజకీయ నాయకుడినంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఒక్క రూపాయి ఒప్పందం కూడా చేసుకోలేదన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## సంపాదకీయం EDITORIAL

## నేడు మందు, మాంసం దుకాణాలు బంద్

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.



## నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పపూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం పీపుల్స్ పాజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# ప్రహసనంగా ఓటర్ల దినోత్సవం!



ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం ఓ ప్రహసనంగా సాగుతోంది. దేశ ఓటర్లలో చైతన్యం కలిగించడంలో.. పక్కాగా ఆధార్ తరహాలో ఓటరు కార్డు అందించడంలో... కచ్చితంగా పౌరులంతా ఓట్లు వేసేలా చర్యలు తీసుకోవడంలో..ఎన్నికల సంఘం విఫలం అవుతూనే ఉంది. ఒక్క శేషన్ కాలంలో తప్ప ఎప్పుడు కూడా ఎన్నికల సంఘం పటిష్టంగా పనిచేయలేకపోయింది. ఎన్నికల సంఘం ఉందన్న బయం లేకుండా పోయింది. ఓట్లు నమోదు చేసుకోవడం మొదలు, ఓట్లను నిలబెట్టుకోవడం, అడ్రస్ మార్పించుకోవడం వంటివన్నీ ఓ ప్రహసనంగా మారాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రభుత్వం ఏర్పడడానికి ఓటే ఆయుధం. కానీ ఆ ఓటు బలంగా, నిర్భయంగా వేయగలిగేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నికల్లో 40,50 శాతం మించి ఓట్లు నమోదు కావడం లేదు. ఓటేయకున్నా ఫర్వాలేదన్న వాదన బలపడి పోయింది. ఓటేయకుంటే క్రమశిక్షణా చర్యలు లేవు. దేశంలో పక్కాగా ఓటు నమోదు..పక్కాగా ఓటరు కార్డు, ఓటేయకపోతే చర్యలు వంటివి ఉండాల్సిందే. అప్పుడే జాతీయ ఓటరు దినోత్సవానికి అర్థం ఉంటుంది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్న ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఓటేయకుండా ఉంటున్న వారిలో అత్యధిక శాతం యువతే అని గుర్తించాలి. దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం.. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలు లోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అయితే ప్రజల్లో నిర్లిప్తతత, రాజకీయాల ప్రమేయం వంటివన్నీ దీనిని నీరుగారుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం. మొదటిసారి ఓటర్‌గా నమోదు చేసుకునే వారికి సహాయం చేయడం, నూతన ఓటర్ గుర్తింపు కార్డులు అందించడం వంటి పనులు అధికారులు చేస్తుంటారు. అలాగే ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా బహిరంగ ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఓటింగ్ పక్రియ, ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు చేస్తున్నారు. అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది. 'ప్రతి ఓటు లెక్కించబడుతుంది. మీ స్వంత ప్రజాస్వామ్యంలో ప్రేక్షకుడిగా ఉండకండి. మీ ఓటు హక్కును వినియోగించుకోండని జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది. 'ఓటు విలువైనది. ఇది అత్యంత పవిత్రమైనది. ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనం ఓటు అన్న విషయాన్ని ఏటేటా గుర్తు చేస్తున్నా..భారతీయ ఓటర్లలో నిర్లిప్తత తొలగించలేకపోతున్నాం. ఓ మంచి నేతను ఎన్నుకో వాలంటే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. అందుకే ప్రజలు కూడా ఓటు విలువ తెలుసుకోవాలి. లేకుంటే ఎవరో కొందరు ఎన్నికవుతూ..మనమీద స్వారీ చేస్తుంటారు. మనం ఓటు వేయ కున్నా పాలకులుగా ఉంటారు. ఇదిలావుంటే ఎన్నికల సంఘం అధికార పార్టీకి కీలుబొమ్మగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం పనితీరుపై భాజపా, కాంగ్రెస్‌ల మధ్య పోస్టల వార్ నడిచింది. ఈసీపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. నిజానికి ఎవరు అధికారంలో ఉన్నా ఇసి పనిచేసుకునేలా చేయడం లేదు. వేలుపెట్టడం ఎక్కువైంది. జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తిమంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు. ఇది ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. మన భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ విషయంలో ఎన్నికల సంఘం పనితీరును మెరుగు పర్చుకుని స్వతంత్రంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పోలింగ్ పక్రియను ఆధునికీకరించడంతో పాటు ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా, ఓటు నమోదును పద్ధతిగా చేసేలా ప్రక్రియను బలోపేతం చేసేందుకు ఈసీ కృషి చేయాల్సి ఉంది. అయితే గత పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం పనితీరు క్షీణించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా... మన ఎన్నికల పక్రియ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొని, ఆదర్శంగా నిలిచిందనే చెప్పాలి. ప్రతి పౌరుడికి ఓటుహక్కు అనేది పట్టణస్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకు విస్తరించింది. మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మన సంస్థల స్వతంత్రతను కాపాడుకోవడం ముఖ్యం. అందుకు మరింతగా ఇసి బలోపేతం కావాల్సిన అవసరం ఉంది.



## నేటి నుంచి రైతుభరోసా

### అసలుసిసలు రైతులకే పథకం
### ఆశగా చూస్తున్న జిల్లా రైతాంగం

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు పక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు పక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబిజాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు. అనంతరం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు. ఇలా గుర్తించిన వాటిని గ్రామసభలో వినిపించి ఆమోదం తీసుకున్నారు. ల్గ÷తు భరోసా పథకం విషయంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం రూ.2 లక్షల రుణమాఫీ మాదిరి కాకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలున్నా అందించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా మొదట ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని మాట తప్పి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామంటుందని, నామ్‌కే వాస్తేగా కాకుండా అర్హులైన రైతులందరికీ ఈ సాయం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు భరోసా ఇవ్వమని ముందే తేల్చారు. ఈ క్రమంలో నేటినుంచి భరోసా పథకం అమల్లోకి రానుంది.

# కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

### గంగాజలంతో వచ్చిన మెస్రం వంశీయులు
### భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం



ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి నెలకొంది. ఏటా నిర్వహించే ఈ జాతరకు వేలాదిగా గిరిజనులు తరలివస్తారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారు. ఈ నెల 28న రాత్రి మహాపూజ, 31న ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పక్కగా ఏర్పాట్లు చేసింది. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, ౖ బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహ జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, ఖిఅ బస్ లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతర లో హోటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆహారం కలుషితం కాకుండా, నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆహారాభద్రతా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



## విజయసాయి ఐదేళ్ల కాలం ... విశాఖకు ఓ పీడకల లాంటిది

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఘాటు వ్యాఖ్యలు

విజయ్ సాయి రెడ్డి ఉన్న ఐదేళ్లు.. విశాఖ ప్రజలకు ఒక పీడకల అంటూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేశారు. విజయసాయి రెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన కన్ను పడిన భూములు వారికి దాకాల్సిందే అని అన్నారు. తన భూములే చాలా వరకు ఉన్నాయని.. బెదిరించి తీసుకుని వారి కుటుంబాల పేరు మీద మార్పించుకున్నారని ఆరోపించారు. వైజాగ్ ఫైల్స్ పేరుతో గతంలో ఆ వివరాలను బయటపెట్టామన్నారు. విశాఖలో అనేక మందిని బెదిరించి కూల్చివేతలు చేశారని.. భూములు ఆక్రమించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ అక్రమాలు చేస్తే, విశాఖలో అంతకుమించి అరాచకాలు చేశారన్నారు. ఆయన ట్వీట్ చూస్తుంటే జాలి, నవ్వు, ఆశ్చర్యం వస్తుందన్నారు. ఆయన ద్వారా నష్టపోయిన వారికి ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. సాయి రెడ్డి విశాఖలో చేసిన పనులను ప్రజలు మర్చిపోరని అన్నారు. చేసిన తప్పులన్నింటికీ చట్టాపరంగా చర్యలు ఉంటాయని.. తప్పించుకోలేరని.. బాధ్యులవుతారు అనుభవించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ మునుగుతున్న పడవ అని... చివరికి జగన్ తప్పితే ఎవరూ మిగలరంటూ కామెంట్స్ చేశారు. జగన్‌కు నీడ లాంటి వ్యక్తి భాగస్వామి.. రాజీనామా చేసి బయటకు వెళ్తున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం అవుతుందన్నారు. త్వరలోనే అయోధ్య రామయ్య మన జిల్లా నుంచి కూడా ఒక రాజ్యసభ సభ్యుడు రాజీనామా చేస్తున్నారని తెలిపారు. వైసీపీ తాజా పరిస్థితికి విజయసాయిరెడ్డి రాజీనామా ఒక ఉదాహరణగా చెప్పుకొచ్చారు. చివరికి జగన్ ఏకాకిగా మిగిలిపోతారన్నారు. పార్టీ పరిస్థితి ఇలా తయారవ్వడానికి జగన్మోహన్ రెడ్డి ఆటిట్యూడ్ కారణమన్నారు. వైసీపీ నిజ స్వరూపం బయటపడిందని.. స్టీల్ పాంట్ ప్యాకేజీ విషయంలో వైసీపీ కళ్ళుండి చూడలేని కబోతుల్లాగా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్లలో స్టీల్ ఎ÷-లాంట్ విషయంలో వైసీపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు, లోకేష్ పెట్టబడులాకర్షించే ప్రయత్నం చేశారని తెలిపారు. విశాఖకు గూగుల్, టీసీఎస్, సంస్థలు మరిన్ని సంస్థలు వస్తున్నాయన్నారు. గతంలో ఏపీకి రావాలంటే భయపడే పరిస్థితి ఉందని.. మళ్లీ బ్రాండ్ క్రియేట్ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ అనవసర రాజకీయాలు మాని పార్టీని, చక్కదిద్దుకుంటే బాగుంటుంది అంటూ గంటా శ్రీనివాస్ హితవుపలికారు.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215